నగ్న చిత్రాలతో బ్లాక్‌మెయిల్..

బాలికపై గ్యాంగ్ రేప్

● హైదరాబాద్ నగరంలో మరో దారుణం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : బాలికను ప్రేమ పేరుతో వలలో వేసుకుని నగ్న చిత్రాలు సేకరించిన శివకుమార్ వాటిని అడ్డం పెట్టుకుని తన స్నేహితులతో కలిసి ఆమెపై సామూ హిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ప్రేమ పేరుతో మైనర్ బాలికను నమ్మించి ఓ యువకుడు తన ముగ్గురు స్నేహితుల సాయంతో ఆమెపై సామూ హిక లైంగికదాడికి పాల్పడ్డాడు. చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు నలుగురు నిందితులను అరెస్టు చేశారు. మహ్మద్‌గూడకు చెందిన బాలిక(14) సీతాఫల్ మండి బీదల బస్తీకి చెందిన శివకుమార్(23)తో కొంత కాలంగా ప్రేమాయణం కొనసాగి స్తోంది. బాలి కను అనేక సార్లు బయటకు తీసుకెళ్లిన శివకుమార్ ఆమె నగ్న చిత్రాలను తన సెల్ ఫోన్‌లో చిత్రీకరించాడు. వాటిని అడ్డం పెట్టుకుని ఏడాదిగా ఆమెను వేధిస్తున్నాడు. వారం రోజుల క్రితం శివకుమార్‌తో పాటు అతడి ముగ్గురు స్నేహితులు బాలికను బెదిరించారు. తాము చెప్పిన చోటికి వస్తే నగ్న చిత్రాలను డిలీట్ చేస్తామని నమ్మించారు. ఆ మాటలు నమ్మిన బాలిక వారి వెంట ఓయూ పరిధి లోనూ ఓ పాత భవనానికి వెళ్లింది. అక్కడ నలుగురు కామాం ధులు ఆమెను బెది రించి సామూహిక అత్యాచారానికి పాల్పడడంతో పాటు ఆ దారుణాన్ని వీడియో తీశారు. ఈ విషయం ఎవరికైనా చెబితే వీడియోలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తామని బెదిరిం చారు. తర్వాతిరోజు బాలిక అనా రోగ్యానికి గురికావడంతో ఏం జరిగిందని కుటుంబ సభ్యులు అడగ్గా జరిగిన విష యాన్ని చెప్పింది. దీంతో వారు రెండ్రోజుల క్రితం చిలకలగూడ పోలీసులకు ఫిర్యా దు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు బుధవారం నలుగురిని అరెస్టు చేశా రు. నిందితుల్లో ముగ్గురు మైనర్లు కావడంతో జువైనల్ హోమ్‌కి తరలించారు.

31న తెలంగాణ ఈసెట్

● నాణ్యమైన మాస్కు ధరించి, శానిటైజర్‌తో రావాలని విద్యార్థులకు కన్వీనర్ సూచన

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ముందుగా ప్రకటించిన మేరకు ఈ నెల 31న తెలంగాణ ఈసెట్-2020ను నిర్వహిసున్నట్లు జేఎన్‌టీయూ ప్రకటించింది. విద్యార్థులు నాణ్యమైన మాస్కు ధరించి, శానిటైజర్లతో పరీక్షా కేంద్రాలకు రావాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఈసెట్ కన్వీనర్ డా. ఎం. మంజూర్ హుస్సేన్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో తప్పని సరిగా భౌతికదూరాన్ని పాటించాలన్నారు. కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఒకే రోజు ముందే హాజరుకావాలని విద్యార్థులకు సూచించారు. ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ టెస్టు విధానంలో నిర్వహిసామని తెలిపారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కోవిడ్-19 నిబంధనలను పాటిస్తూ విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. తెలంగాణలోని 56 సెంటర్లు, ఏపీలోని 4 సెంటర్లలో ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెబ్‌సైట్ లో మాక్ టెస్టు కూడా అందుబాటులో ఉందని, అవసరం ఉన్న విద్యార్థులు వినియోగించు కోవాల న్నారు. మొత్తం 28040 మంది దరఖాస్తు చేసుకోగా... ఇప్పటి వరకు 244 87మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని చెప్పారు. పరీక్ష నిర్వ హణకు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిం డెంట్లు, పరిశీలకులకు ఆన్‌లైన్ ఓరియెంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించినట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు టీఎస్ ఈసెట్2020 వెబ్‌సైట్‌ను సందర్శించాలని విద్యార్థులకు సూచించారు.

ఆన్‌లైన్ క్లాసులపై లెక్చరర్లకు శిక్షణ

● ఇంటర్ విద్యాసంవత్సరంపై ప్రభుత్వం మార్గదర్శకాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణలో ఇంటర్ విద్యా సంవత్సరంపై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. సెప్టెంబర్ 1 నుంచి ఆన్‌లైన్ ద్వారా క్లాసులు నిర్వహించనున్నారు. ఇప్పటికే లెక్చరర్లకు ఆన్ లైన్ క్లాసులపై శిక్షణ ఇచ్చామని ఇంటర్ బోర్డు కార్యదర్శి ఉమర్ జలీల్ గురువారం తెలిపారు. ఆన్‌లైన్ క్లాసులపై ప్రభుత్వం నుంచి తమకు ఆదేశాలు వచ్చాయన్నారు. డిజిటల్, టీవీ, టీశాట్, ఈ లెర్నింగ్ ద్వారా క్లాసులు జరుగుతాయన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 10.30 గంటల వరకు, సాయం త్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు క్లాసులుంటాయని తెలిపారు. ఈ క్లాసుల ద్వారా విద్యార్థులకు ఏమైన డౌట్స్ వస్తే.. విద్యార్థులు, లెక్చరర్ల కు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశామని, దాని ద్వారా పరిష్కరిస్తారని ఉమర్ జలీల్ తెలిపారు.

డీడీ యాదాద్రి, టీశాట్ ఛానళ్లు

ప్రసారం చేయాల్సిందే

● డీఈఓలను ఆదేశించిన పాఠశాల విద్యాశాఖ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఆన్‌లైన్ పాఠాలను ప్రసారం చేసే టీసాట్ ఛానళ్లు... నిపుణ, విద్యతోపాటు డీడీ..యాదాద్రి ఛానళ్లను కేబుల్ ఆపరేటర్లు తప్పనిసరిగా ప్రసారం చేసేలా చర్యలు తీసుకోవాలని డీఈవోలను పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది. ఇందుకు జిల్లా కలెక్టర్ల సాయం తీసుకోవాలని సూచించింది. కొన్ని ప్రాంతాల్లో కేబుల్ ఆపరేటర్లు ఈ ఛానళ్లను ప్రసారం చేయడం లేదని ఫిర్యాదులు అందాయని, వెంటనే డీఈవోలు జిల్లా కలెక్టర్లను కలిసి టీసాట్, డీడీ యాదాద్రి ఛానళ్లు తప్పనిసరిగా ప్రసారం అయ్యేలా చూడాలని నిర్దేశించింది. జిల్లా కలెక్టర్లతో కేబుల్ ఆపరేటర్లకు ఆదేశాలు ఇప్పించాలని సూచించింది. ఈ విషయంలో పురోగతిని, అడ్డంకులను వెంటనే తెలుపాలని డీఈఓలను పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది.

దేశానికి ధాన్యాగారం తెలంగాణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : భారతదేశానికి ధాన్యాగారంగా తెలంగాణ రాష్ట్రం కొలువుదీరిందని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. హరిత విప్లవానికి రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం గణనీయమైన వృద్ధి సాధించేందుకు రాష్ట్రంలో బలమైన పునాధులు వేయగలిగామన్నారు. తద్వారా ఆహార ధాన్యాల ఉత్పత్తిని గణనీయంగా పెంచుకున్నామన్నారు. అయినప్పటికీ శాస్త్రీయ వ్యవసాయ విధానాలు, సాగు పద్ధతులపై అధ్యయనం అవసరమని అభిప్రాయపడ్డారు. ఇప్పటికప్పుడు ఆ ఫలాలను రైతులకు అందించడమే మన లక్ష్యం కావాలని వ్యవసాయ పట్టభద్రులకు పిలుపునిచ్చారు. గురువారం ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఛాన్స్‌లర్ హోదాలో గవర్నర్ తమిళిసై మాట్లాడారు. దృశ్యమాధ్యమ విధానంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.

ఇరిగేషన్, వ్యవసాయం, వ్యవసాయాధారిత రంగాల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులతో తెలంగాణ రాష్ట్రం భారత దేశ ధాన్యాగారంగా ఎదుగుతున్నదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ, చేపల పెంపకం, గొర్రెల పంపిణీ, రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలతో వ్యవసాయ రంగం ఎంతో పురోగతి సాధిస్తోం దన్నారు. స్నాతకోత్సవం ద్వారా పట్టాలు పొందుతున్న విద్యార్థులు, పరిశోధకులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు నిబద్ధత గల పరిశోధనలతో వ్యవసాయ రంగ సుస్థిరతకు పాటుపడాలని పిలుపునిచ్చారు. హరిత విప్లవం ద్వారా వ్యవసాయ ధాన్యాల ఉత్పత్తిని గణనీయంగా పెంచుకున్నామన్నారు. ఆహార భద్రత సాధించగలిగామని, ఈ క్రమంలో విపరీతంగా రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకంతో నేల సారానికి,పర్యావరణానికి హాని జరుగుతున్న దని ఆందోళన వ్యక్తం చేశారు.

రసాయనికాలతో కూడిన వ్యవసాయంతో వ్యవసాయ సుస్థిరత, ఆహార భద్రత కూడా ప్రమాదంలో పడుతున్నదని గవర్నర్ స్పష్టం చేశారు. ఈ పరిస్థితిని అధిగమించాలంటే సంప్రదాయ విజ్ఞానాన్ని, శాస్త్ర సాంకేతికతల అనుసంధానం తో వ్యవసాయాన్ని పరిపుష్టం చేసుకుని సుస్థిర పద్ధతుల ద్వారా ఆహార భద్రత సాధించాలన్నారు. ఈ సందర్భంగా 12 మంది విద్యార్థులకు యూజీలో 10 మంది విద్యార్థులకు పీజీలో గోల్డ్ మెడల్స్, అలాగే 30 మంది స్కాలర్స్‌కు పిహెచ్‌డి పట్టాలు అందజేశారు.

● హరిత విప్లవానికి రాష్ట్రం ఆదర్శం ● శాస్త్రీయ వ్యవసాయ విధానాలు, సాగుపద్ధతులపై అధ్యయనం అవసరం ● వ్యవసాయ వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ తమిళిసై

ఏ ప్రాతిపదికన రూ.25 లక్షలకే

భూమి కేటాయించారు?

● తెలంగాణ ఉద్యమకారులందరి విషయంలో ఇలాంటి నిర్ణయమే తీసుకుంటారా..?

● దర్శకుడు శంకర్‌కు భూ కేటాయింపులపై హైకోర్టు వ్యాఖ్యలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తక్కువ ధరకే తెలంగాణ ప్రభుత్వం దర్శకుడు శంకర్‌కు భూమిని కేటాయించడంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రూ.2.5కోట్ల విలువైన భూమిని రూ.25లక్షలకు ఏ ప్రాతిపదికన కేటాయించారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అయితే తెలంగాణ ఉద్యమంలో శంకర్ కీలక పాత్ర పోషించారని అడ్వకేట్ జనరల్ హైకోర్టు తెలిపారు. దీంతో... తెలంగాణ కోసం త్యాగం చేసిన వేలమంది విషయంలో ఇలాగే నిర్ణయం తీసుకుంటారా..? అని కోర్టు ప్రశ్నించింది. హైదరాబాద్‌లో ఇప్పటికే అద్భుతమైన రామోజీ ఫిల్మ్ సిటీ ఉందని గుర్తు చేసిన హైకోర్టు ధర్మాసనం... అంతగా కావాలనుకుంటే ప్రభుత్వమే సొంతంగా సినిమా స్టూడియో నిర్మించొచ్చుకదా..? అని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ భూములను సినీ పరిశ్రమ ఆక్రమించడానికి వీల్లేదని తెలిపింది. ప్రభుత్వం తప్పుడు సంకేతాలు ఇవ్వరా దని సూచించింది. కేబినెట్ నిర్ణయాల్లో సహేతు కత ఉండాలని పేర్కొంది. కేసు తదుపరి విచారణను రెండు వారాలు వాయిదా వేసింది. రంగారెడ్డి జిల్లా మోకిల్లాలో స్టూడియో నిర్మాణం కోసం దర్శకుడు శంకర్‌కు ఐదెకరాల భూమిని రూ.25లక్షలకు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ భూ కేటాయింపును ప్రశ్నిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

ధర్మానిదే అంతిమ విజయం

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం తీర్పు హర్షణీయం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు సంబంధించిన అంశంపై సుప్రీంకోర్టులోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తెలిపారు. ఈ తీర్పు స్వతంత్ర భారత దేశంలో రిజర్వేషన్ల ఫలాలను పొందలేని ఎస్సీ, ఎస్టీ ఉప కులాలకు ఊరట కలిగించిందని, సామాజిక న్యాయానికి, సమాన పంపిణికి ఈ తీర్పు నిలువెత్తు నిదర్శనమని గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్గీకరణ అంశానికి తాత్కాలికంగా కొన్ని అడ్డంకులు రావచ్చని, కానీ అంతిమ విజయం ధర్మానిదేనని, సామాజిక, న్యాయమైన వర్గీకరణ కచ్చితంగా జరిగి తీరుతుందని కృష్ణ మాదిగ అభిప్రాయపడ్డారు. దేశ వ్యాప్తంగా ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అందని వర్గాలు సబ్‌కోటా ఇవ్వాలని దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తెలుగు నేలకేంద్రంగా దేశ వ్యాప్తంగా జరు గుతున్న వర్గీకరణ పోరాటం దేశ వ్యాప్తంగా చర్చకు దారి తీసిందన్నారు. ఇప్పుడు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు హర్షించదగ్గ విషయమన్నారు. ఏడు దశాబ్దాలుగా కొన్ని కులాలు తమ జనాభాకు మించి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు ఫలాలు అనుభవిస్తూ మిగతా ఎస్సీ కులాలకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది స్వార్థపరులు వర్గీకరణ కాకుండా అడ్డుతగులుతున్నారని ఆయన విమర్శించారు. పంజాబ్ ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని రద్దు చేయాలని కుట్రలు చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లారని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో అమలైన వర్గీకరణ చట్టానికి వ్యతిరేకంగా కూడా ఇలాంటి కుట్ర బుద్ధితో రద్దు చేయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జస్టిస్ అరుణ్‌మిశ్రా నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు అన్ని కులాలకు న్యాయం జరిగేలా దారి చూపెట్టిందన్నారు.

లాసెట్ తేదీని మార్చాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: లాసెట్ ఏంట్రెన్స్ పరీక్షలు తేదిని మార్చాలని ఎబీవీపీ రాష్ట్రకార్యదర్శి అంబాల కిరణ్ ప్రభుత్వా న్ని కోరారు. ఈ మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ టి. పాపిరెడ్డికి ఆయన ఆన్‌లైన్‌లో లేఖ పంపారు. తెలంగాణ రాష్ట్రంలో ఏంట్రెన్స్ పరీక్షలు షెడ్యూల్లో అక్టోబర్ 04 న లాసెట్ నిర్ణయించారని గుర్తు చేశారు. ఒక్కేరోజు ఈ పరీక్షలు నిర్వహించ డం వల్లన అభ్యర్థులు ఎదో ఒక్క పరీక్ష నష్టపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో పరీక్ష తేదిని మార్చుకునే అవకాశం ఉంది కావున లాసెట్ తేదీని మార్చు చేసి అభ్యర్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

దళితుల భూములు

తిరిగి ఇవ్వాలి

● మేడ్చల్ కలెక్టర్‌ను కోరిన కాంగ్రెస్ నేత వీహెచ్

కిసర మండలంలోని కబ్జాకు గురైన దళితుల భూములను.. తిరిగి వారికి ఇవ్వాలని పీసీసీ మాజీ అధ్యక్షుడు వి. హనుమంతరావు కోరారు. భూములు కోల్పోయిన దళిత వర్గాలతో కలిసి గురువారం మేడ్చల్ కలెక్టర్‌ను వీహెచ్ కలిశారు. అయితే కొంత మంది రియల్ వ్యాపారులు.. మృతి చెందిన వారి సంతకాలను పోర్జరీ చేసి విలువైన భూములను అక్రమంగా కబ్జా చేశారని ఆయన వివరించారు. ఈ భుముల విషయంలో కోర్టులో కేసు నడుస్తున్నప్పటికి.. కొంత మంది రెవిన్యూ అధికారులు పట్టాదారు పాసు పుస్తకాలు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేసిన సంబంధిత అధికారులపైన చర్యలు తీసుకోవాలని వీహెచ్ కోరగా.. దళితులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

సమన్వయంతో జాతీయ రహదారుల నిర్మాణం

● అటవీ, జాతీయ రహదారుల శాఖ నిర్ణయం ● పెండింగ్ అనుమతులు, పనులపై రెండు శాఖల ఉన్నతాధికారుల సమావేశం ● నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులు, ప్రాజెక్టుల పనుల్లో జాప్యం నివారణపై చర్చ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: జాతీయ రహదారుల నిర్మా ణంలో జాప్యాన్ని నివారిం చేందుకు పరస్పర సహకారం, సమన్వయంతో పనిచేయాలని అటవీశాఖ, నేషనల్ హైవేస్ అథారిటీ నిర్ణయించాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న వివిధ జాతీయ రహదారుల నిర్మాణం, పనుల జాప్యం, అటవీ అనుమతుల పురోగతిపై అటవీ, జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు ఆన్‌లైన్ ద్వారా సమావేశ మయ్యారు. అరణ్య భవన్ నుంచి అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్.శోభ, ఇతర ఉన్నతాధి కారులు సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న సుమారు పదికి పైగా జాతీయ రహదారుల నిర్మాణం, పురోగతి, కొన్ని చోట్ల ఆలస్యానికి గల కారణాలను ప్రాజెక్టుల వారీగా చర్చించారు. రహదారుల నిర్మాణం కోసం అటవీ భూమి అవసరమైన ప్రతిచోటా కచ్చితమైన నిబంధ నలు పాటించాలని, అనుమతుల ప్రక్రి యకు సంబంధించిన పేపర్‌వర్క్, ఆన్‌లైన్ అప్‌లోడ్ అంతా కేంద్ర అటవీ పర్యావరణ శాఖ నిబంధనలకు లోబడి పూర్తిచేస్తుందని పీసీసీఎఫ్ శోభ వెల్లడించారు. అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించిన తర్వాతే అటవీ భూమి మళ్లింపు, ప్రత్యామ్నాయ భూమి కేటా యింపు, నిజామా బాద్, జగదల్‌పూర్ (ఎన్.హెచ్-63), రుద్ర ంపూర్-భద్రాచలం(ఎన్‌హెచ్-221), హైద రాబాద్-భూపాలపల్లి (ఎన్‌హెచ్- 163)లో భాగంగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, మన్నెగూడ- రావులపల్లి, నకిరేకల్- నాగార్జునసాగర్ (ఎన్‌హెచ్-365/565) తదితర రోడ్ల నిర్మాణం, వెడల్పు ప్రక్రియపై ప్రధానంగా చర్చ జరిగింది.

అటవీ అనుమ తులకు సం బంధించి జాతీయ రహదారుల సంస్థతో పాటు రోడ్లు భవనాల శాఖ అధికారుల అనుమానాలను అన్నింటినీ అటవీశాఖ అధికారులు నివృత్తి చేశారు. జాతీయ రహదారుల సంస్థ తరుపున సమావేశంలో పాల్గొన్న అదనపు డైరెక్టర్ జనరల్ రవిప్రసాద్ అనుమతుల్లో జాప్యం వల్ల జాతీయ రహదారుల ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నా యని, ఇకపై తమ శాఖ తరు పున జాప్యం లేకుండా, అటవీశాఖతో సమన్వయం చేసుకుం టామని తెలిపారు. సమావేశంలో పీసీసీఎఫ్ ఆర్ఎం. డోబ్రి యాల్, ఆర్‌అండ్‌బీ ఈఎన్‌సీ గణపతిరెడ్డి, అదనపు పీసీసీఎఫ్ చంద్రశేఖర్‌రెడ్డి, డీసీఎఫ్ శ్రీనివాసరావు, వివిధ జిల్లాలకు చెందని అటవీ, రోడ్లు, భవనాలశాఖ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

అవంతి ఫీడ్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ప్లాట్ నం.103, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్ స్క్వేర్, పాండురంగాపురం, విశాఖపట్నం-530 003, ఆంధ్రప్రదేశ్.
కార్పొరేట్ కార్యాలయం: జి-2, కాన్‌కోర్డ్ అపార్ట్‌మెంట్స్, 6-3-658, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ.
టెలిఫోన్ : 040-23310260/61, ఇ-మెయిల్: avantiho@avantifeeds.com,
వెబ్‌సైట్: www.avantifeeds.com సిఐఎన్: ఎల్16001ఎపి1993పిఎల్‌సి095778

1. జూన్ 30, 2020తో ముగిసిన త్రైమాసిక కొరకు కన్సాలిడేటెడ్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(రూ. లక్షలలో ఇతర విధముగా తెలిపిన మినహా)

వివరాలు	ముగిసిన త్రైమాసికం జూన్ 30, 2020	ముగిసిన త్రైమాసికం జూన్ 30, 2019	"ముగిసిన సంవత్సరం మార్చి 31, 2020"
	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేసినవి
కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం)	95,540.01	1,09,349.49	4,11,529.15
నికర లాభం కాలానికి (పన్ను & మినహాయింపదగిన వటంలకు ముందు)	14,701.14	14,526.56	48,486.03
నికర లాభం కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన వటంల తరువాత)	14,701.14	14,526.56	48,486.03
నికర లాభం కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన వటంలకు తరువాత)	11,599.24	10,145.23	38,628.59
మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలం కొరకు లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉన్నది)	10,384.52	9,278.71	34,554.77
ఈక్విటీ వాటా మూలధనం	1,362.46	1,362.46	1,362.46
ఇతర ఈక్విటీ (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా)			1,39,006.40
ప్రతి వాటా ఆర్జనలు (అసాధారణ వటంల తరువాత) (ముఖ విలువ రూ.1/- ఒక్కొక్కటి)			
బేసిక్	7.64	6.82	25.43
డైల్యూటెడ్	7.64	6.82	25.43

సూచనలు :
2. ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ ఆర్థిక ఫలితాలపై అదనపు సమాచారం బిగువ విధముగా ఉన్నది.

(రూ. లక్షలలో ఇతర విధముగా తెలిపిన మినహా)

వివరాలు	ముగిసిన త్రైమాసికం జూన్ 30, 2020	ముగిసిన త్రైమాసికం జూన్ 30, 2019	ముగిసిన సంవత్సరం మార్చి 31, 2020
	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేసినవి
కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం)	77,779.13	90,722.34	3,16,257.16
నికర లాభం కాలానికి (పన్ను & మినహాయింపదగిన వటంలకు ముందు)	11,246.61	12,155.67	37,637.49
నికర లాభం కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన వటంల తరువాత)	11,246.61	12,155.67	37,637.49
నికర లాభం కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన వటంలకు తరువాత)	8,592.58	8,008.40	28,597.67
మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలం కొరకు లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉన్నది)	8,569.36	7,992.65	28,513.23
ఈక్విటీ వాటా మూలధనం	1,362.46	1,362.46	1,362.46
ఇతర ఈక్విటీ (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా)			1,18,594.17
ప్రతి వాటా ఆర్జనలు (ముఖ విలువ రూ.1/- ఒక్కొక్కటి)			
బేసిక్	6.31	5.88	20.99
డైల్యూటెడ్	6.31	5.88	20.99

3. పైన తెలిపిన ఆడిట్ చేయని ఫలితాలు ఆగస్టు 21, 2020న తన సమావేశంలో ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆగస్టు 27, 2020న జరిగిన తన సమావేశంలో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి. కంపెనీ యొక్క సంస్థాగత ఆడిటర్లచే పై ఫలితాలు పరిమిత సమీక్ష చేపట్టబడినవి.
4. సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ అవసరాలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన జూన్ 30, 2020 తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సవరిత సమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. జూన్ 30, 2020 తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి సమూనా స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు (www.nseindia.com, www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ http://www.avantifeeds.com/Quarterly Results.php తో అందుబాటులో కలవు.

బోర్డు ఉత్తర్వు మేరకు
మెస్సర్స్ అవంతి ఫీడ్స్ లిమిటెడ్ కొరకు
ఎ.ఇంద్ర కుమార్
హోల్డ్ & మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్: 00190168

ప్రదేశం : హైదరాబాద్
తేది : ఆగస్టు 27, 2020

తెలంగాణ ప్రభుత్వము
మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయము, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ:రంగారెడ్డి జిల్లా (టిఎస్)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

ఇసిఎ : రూ.80,64,000=00తో ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్‌పై (1)పని కొరకు టెండరు ఆహ్వానించబడుతున్నది. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది : 31.08.2020న ఉ॥10.00గంటలు, బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది : 03.09.2020న సా॥4.35గంటలు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. బిడ్డు ఆహ్వానించు అధికారి :కమిషనర్, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ, తెలంగాణ రాష్ట్రం, ఫోన్ 9849905765, 9440868304 కు సంప్రదించగలరు.

సం/- కమిషనర్, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ

Ro No.4356-PP/CL/Advt/1/2020-21, Dt. 27.08.2020

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఎన్ఐటి నెం.16/సర్కిల్-16/కమిషనర్-డివిసి-16(డివిసి-9డి).ఎన్‌బిఇఎన్/జెహెచ్‌ఎంసి/2020 తేది: 27.08.2020
పరిపాలన: కమ్యూనిటీ హాల్స్, పనులు మరియు ఇతర పనులు అంబర్‌పేట సర్కిల్-16 ఎన్‌బిఇఎన్, జెహెచ్‌ఎంసి, ప్రారంభ తేది 28-08-2020న సా॥ 05.30 గంటల నుండి, బిడ్ సమర్పించుటకు చివరి తేది & సమయం : 07.09.2020న సా॥3.00గంటల వరకు, శ్రీమతి కె. అశాలత, కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్-16, సర్కిల్-16, అంబర్‌పేట, సికింద్రాబాద్ జోన్, జెహెచ్‌ఎంసి సెల్ 9963505657 సంప్రదించి కార్యనిర్వాహక ఇంజనీర్ చిరునామా : డివిజన్-16 ఎన్‌బిఇఎన్, జెహెచ్‌ఎంసి అపిస్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ అనగా www.tender.telangana.gov.in పైన చూడవచ్చును.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్-16, ఎన్‌బిఇఎన్, జెహెచ్‌ఎంసి

Ro No.4367-PP/CL/Advt/1/2020-21, Dt. 27.08.2020

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

టెండరు ప్రకటన

నెం. /జెహెచ్‌ఎంసి/టిపిసి/ఇఇ/2020-21 తేది :26.08.2020
డివ్యూటీ కమిషనర్,